మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 19 మే 2024 | పేజీలు 8

# ఖరీఫ్‌కు కందులు వచ్చేనా?

- ఖరీఫ్ సీజన్‌కి పారదర్శకంగా పంపిణీ జరుగునా.. !
- సందేహంలో పేట రైతులు..
- వ్యవసాయశాఖలో బయటపడిన అక్రమాలు, కప్పిపుచ్చిన అధికారులు ?

**నారాయణపేట మేజర్,న్యూస్:** నారాయణపేట జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతుల కోసం ఎన్ఎఫ్ఎస్ఎం- మిని కిట్స్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా నారాయణపేట జిల్లాకి దాదాపు 1750 ప్యాకెట్ల కందులు రైతులకి ఉచిత పంపిణీ కై జిల్లా వ్యవసాయ శాఖకి రావడం జరిగింది. జిల్లాలోని మండలము వారీగా అలాట్మెంట్ చేసినవి కోస్గి మండలానికి 13 క్వింటాల్, మద్దూరు మండలానికి 16 క్వింటల్, మాగనూర్ మండలానికి 1 క్వింటల్, మక్తల్ మండలానికి 4 క్వింటాల్, నర్వ, ఊట్కూర్, నారాయణపేట 12 క్వింటల్, దామరగిద్ద 18 క్వింటాల్ మండలానికి 6 క్వింటాల్, ఒక్కో బ్యాగు నాలుగు కిలోల చొప్పున నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ నుండి రైతులకు ఉచితంగా కందుల ప్యాకెట్లు అందించినట్లు అధికారులు నివేదిక ఇవ్వడం అయింది. జిల్లా లోని అన్ని మండలాలో రైతులకు మొత్తము 1750 ప్యాకెట్ల కందుల సరఫరా కోసం రావడం జరిగిందని నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారి తెలియజేయడమైనది. కానీ దామరగిద్ద, నారాయణపేట రెండు మండలాలకి సంబంధించిన 750 కందుల ప్యాకెట్లు దాదాపు 30 క్వింటాల్ కందులను రైతులకు అందించవలసింది పోయి దామరగిద్ద మండల గత వ్యవసాయ అధికారి అరవిందు అక్రమాలకు పాల్పపడినట్లు ఒక్క కందుల ప్యాకెట్ కూడా రైతులకు ఇవ్వనట్టు గ్రహించిన అధికారులు మండల వ్యవసాయ అధికారి అరవింద్ ని జిల్లా కలెక్టరు అధికారికంగా సస్పెండ్ చేసినట్టు తెలుస్తుంది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇట్టి విషయము రైతులకు ఎవరికి తెలియకుండా సైలెంట్ గా కప్పిపుచ్చారు. దామర్ గిద్ద మండల రైతుల కు నోట్లో మట్టి కొట్టిన వ్యవసాయ అధికారులు , రైతులకి అవగాహన లేక బయట ఫర్టిలైజర్ షాప్ లో వెయ్యిల రూపాయాలు వెచ్చించి కందుల విత్తనాలు కొనుగోలు చేసిన సరైన నాణ్యమైన విత్తనాలు దొరకాక నకిలీ విత్తనాలతో మొలకెత్తని పంటలు చూసి రైతులు ఆత్మ హత్యలు వేసుకున్న సంఘటనలు చాలానే జారినాయి. రైతులను కాపాడవలసిన ప్రభుత్వ అధికారులే కొక్కు దొంగల మారితే ఇక కాపాడే వారు ఎవరని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఈసారైనా ఖరీఫ్ లో ఎన్ఎఫ్ఎస్ఎం- మిని కిట్స్ కూడారైతులకు జిల్లాల వారీగా నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ నుండి ఉచితంగా వచ్చే కందుల ప్యాకెట్లను పూర్తిగా అమలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.






## జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు
# పకడ్బంది చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జూన్ 9న జరగబోయే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రాంతీయ సమన్వయ కర్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రూప్ 1 పరీక్షలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభమయ్యే పరీక్షకు అభ్యర్థులు 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని సూచించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని, 10 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు పెన్ను, హాల్ టికెట్ తప్పా ఎలాంటి ఇతర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగుతుందని, రెండు అంచల్లో తనిఖీలు, గేటు వద్ద, లోపల సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోనున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అధికారులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** చదువు మానేసి బడి బయట ఉన్న పిల్లలందరూ పాటశాలల్లో చదువుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులు ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు పోలీస్, విద్యాశాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. జూన్ నెల నుంచి అక్టోబర్ నెల వరకు బడిలో చేరిన విద్యార్థులు కొంతమంది వ్యవసాయ పనులకు వెళ్తుండడంతో హాజరు శాతం తగ్గుతోందని, ఆ ప్రభావం పదో తరగతి పరీక్ష ఫలితాలపై పడుతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే పిల్లల్లో విద్యా ప్రమాణాలు పడిపోవడమే కాక, వారు చదువులో వెనకబడే అవకాశం ఉందన్నారు. జూన్ 1 నుంచి అంగన్ వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున మూడేళ్లు నిండిన చిన్నారులందరూ అంగన్ వాడీ కేంద్రాల్లో చేరేలా వారి తల్లి తండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కేంద్రాల్లో పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు, పోషకాహారాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఐసీడీఎస్, ఐసీపీఎస్, పోషణ అభియాన్, (డీ హెచ్ఈడబ్ల్యూ) డిస్ట్రిక్ట్ హబ్ ఏమ్పవర్మెంట్ ఆఫ్ ఉమెన్, (ఎన్ హెచ్ టీ ఎస్) న్యూట్రిషన్ %డ% హెల్త్ ట్రాకింగ్ సిస్టం, ( ఎస్ఎస్ఎఫ్ పీ) సుపెర్వైస్డ్ సప్లమెంటరి ఫీడింగ్ ప్రోగ్రాం, సఖి కేంద్రం పనితీరు, విధులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాల అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, జిల్లాలో బాలల హక్కులు కాపాడేందుకు, మహిళా సాధికారతకు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్, దివ్యాంగుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీ డబ్ల్యూవో సుధారాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహ, ఐసిడిఎస్ సిడిపిఓలు హేమలత, కమలాదేవి, సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యము కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా సేకరించాలి
- అదనపు కలెక్టర్ కే సీతారామారావు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సేకరించాలని నాగర్ కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ కే .సీతారామారావు సూచించారు. శనివారం కొల్లాపూర్, మాచినేనిపల్లి, పెంట్లవెల్లిలో పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడ్లను పూర్తిగా ఎండబెట్టిన కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చేలా రైతులకు సూచించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా

మిగతా 2లో

## ధాన్యము కొనుగోళ్లను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన టార్పాలిన్లను రైతులకు ఇవ్వాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు అధికారులను సంప్రదించి గన్నీబ్యాగులను సమకూర్చుకోవాలన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను అంచనావేస్తూ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. 17శాతం తేమ ఉన్న వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్లు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా రథోత్సవం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్.** మున్సిపాలిటీ పరిధిలోని పైపాడులో విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి 14వ ఆరాధన ఉత్సవాల శుభ సందర్భంగా శనివారం సాయంత్రం రథోత్సవానికి మామిడి తోరణాలతో విద్యుత్తు దీపాలతో అలంకరణ నిర్వహించి బ్రహ్మంగారి గోవిందమ్మ సిద్దయ్య ఉత్సవ విగ్రహాలను రథోత్సవంలో నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి వేల సంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు.

## వైన్ షాపులో చోరీ




**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని కనకదుర్గ వైన్స్ లో శుక్రవారం రోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రేకు పైకప్పు బ్లేడుతో కోసి అందులోకి ప్రవేశించి 25 వేల రూపాయలు నగదు ఒక ఫుల్ బాటిల్ చోరీకి గురైనట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి కనకదుర్గ వైన్స్ లో పనిచేస్తున్న క్యాషియర్ సురగొని యుగంధర్ గౌడ్ రోజు మాదిరిగా రాత్రి షాపు మూసి తిరిగి ఉదయం పది గంటల సమయంలో షాపు తెరిచి చూడగా కౌంటర్ లో ఉన్న 25వేల రూపాయలు నగదు ఎత్తుకెళ్లారని అయితే షట్టర్ మూసినట్లు ఉంది షాపు లోపలికి ఎలా వెళ్లారని అనుమానంతో షాపు మొత్తం చూడగా రేకు పైకప్పు బ్లేడుతో కోసి అందులో నుండి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించినట్లు ఒక ఫుల్ బాటిల్ తో మొత్తం 27 వేల రూపాయలు నష్టపోయినట్లు బాధితుడు ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించినట్లు ఎస్సై తెలిపారు

## అకాల వర్షం కురిసి తడిసిన ధాన్యం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి అక్కడ ఎండకు అరబోయడంతో వాన దేవుడు వచ్చి చేతికొచ్చిన వారి ధాన్యం తడిసిపోయింది అని ఆందోళనకు గురవు తున్నారు. మద్దతు ధర వస్తుందోనని మరింత ఎండబెట్టాలి అని చూస్తే వాన చినుకులు వచ్చిమరింతనష్టం వాటిల్లింది అని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** ఎదురెదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహనం (ఎపీ28 ఏహెచ్5077) ఢీకొని వ్యక్తి తల పగిలి కుడి చేయి దేహం నుంచి విడిపోయి దుర్మరణం చెందాడు.సంఘటన వివరాల ప్రకారం నవాబ్ పేట-గురుకుంట గ్రామాల మధ్య రోడ్డు మీద ఎదురెదురుగా వస్తున్న ట్రాక్టర్ ట్రాలీకి ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తికి ట్రాక్టర్ ట్రాలీకి ద్విచక్ర వాహనం ఢీకొట్టింది.ఆ వ్యక్తి తలకు బలంగా తాకడంతో మెదడు బయటకు వచ్చి దేహం నుంచి కుడి చేయి విడిపోయి అక్కడికక్కడే మృతిచెందారు.వ్యక్తి ఎవరనేది త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని సంఘటన విషయం తెలుసుకున్న ఎస్సై అభిషేక్ రెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి అక్కడ ప్రమాదానికి కారణం అయిన ట్రాక్టర్ ను ద్విచక్ర వాహనాన్ని పోలీసు స్టేషన్ లో సీజ్ చేసి అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి తరలించినట్లు ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు.ట్రాక్టర్ ను అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ అనిల్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## - రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జూన్ 9న నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్- 1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్ టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజూ ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9-00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థతుల్లో 10-00 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. జిల్లాలలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీలను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టీసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో 5231 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలియజేసినారు. ఎలాంటి అసౌకర్యం జరగకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

# పదేళ్ల వయసులోనే కీర్తి చాటిన చిన్నారి

## - కరాటేలో ఇంటర్నేషనల్ మెడల్స్ 9, నేషనల్ లెవెల్ మెడల్స్ 18 సాధించిన ఆలంపల్లి సాన్వి చంద్ర

## - చిన్న వయస్సులోనే సత్తా చాటిన చిచ్చర పిడుగు







**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** పదేళ్ల వయసులోనే కరాటే లో దేశ విదేశాల్లో 27 మెడల్స్ సాధించి మన దేశానికి వన్నెతెచ్చిన చిన్నారి ఆలంపల్లి సాన్వి చంద్ర. కరాటే లో ఐదేళ్ల వయసునుండే మక్కువ చూపడం తో తల్లి తండ్రులు ఆమెకు కరాటే శిక్షణ ఇప్పించారు. చిన్న నాటి నుండే ఆమె కరాటే పై మక్కువ పెంచుకొని బ్లాక్ బెల్ట్ సాధించారు. ఒక వైపు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్ బ్రాంచ్ లో 6 వ తరగతి చదువుతూనే కరాటే లో తన ప్రతిభను చాటారు. నాలుగు దేశాలలో జరిగిన కరాటే చాంపియన్ షిప్ లలో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో 9 మెడల్స్ సాధించారు. దేశం లోని వివిధ రాష్ట్రాలలో జరిగిన కరాటే ఛాంపియన్షిప్ లలో 18 మెడల్స్ సాధించి దేశానికే వన్నె తెచ్చారు.తల్లి తండ్రులు ఆలంపల్లి సంతోష్ కుమార్ - భరణి ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే ఛాంపియన్షిప్ పోటీల లో చిన్న వయస్సు లోనే అద్భుత చరిత్ర ను సృష్టించిన చిన్నారిని పలువురు అభినందించారు. శోభకాయి శీటో కరాటే డు తెలంగాణ కర్మన్ ఘాట్ డూజో కోచ్ కలిమెలా శామ్యూల్ ఆలంపల్లి శాన్వి చంద్రకు కోచ్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా శాన్వి తల్లిదండ్రులు అలంపల్లి సంతోష్ కుమార్ - భరణి మాట్లాడుతూ తమ కూతురిని భవిష్యత్తులో దేశానికి సేవ చేసే నిమిత్తం ఆర్మీ ఆఫీసర్ గా చూడాలన్నదే తమ కళ అని చెబుతూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలో 5వ వార్డు ఇందిరా కాలనీకి చెందిన గంధం డేవిడ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. 5వ వార్డుకు చెందిన కందికోట శ్రీను, జానంపేట శ్రీనివాసులు గంధం డేవిడ్ మరణించిన విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రగాఢ సంతాపం తెలిపి మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేశారు.వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, కుమార్, గంధం బాలు, అంజిలు గంధం డేవిడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

● పట్టణంలో 22వ వార్డు సంత బజార్ చెందిన వడ్డే కురుమూర్తి అనారోగ్యంతో బాధపడుతు శనివారం మృతి చెందాడు. వార్డుకు చెందిన స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ప్రకాష్ రెడ్డి, సింగోటం నాయుడు, చిరంజీవి, శశాంక్ సాగర్లు వడ్డె కురుమూర్తి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు.

●పట్టణంలో 8వ వార్డు జంగాలగుట్టకు చెందిన గగనం రాములు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. వార్డుకు చెందిన స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ,

# కూలీలకు పని ప్రదేశానికి వెళ్లడానికి వాహన సౌకర్యం కల్పించాలి



**వంగూరు మేజర్ న్యూస్.** ఉపాధి కూలీలకు పని ప్రదేశానికి వెళ్లడానికి వాహ న సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామి శనివారం డిమాండ్ చేశారు. మండల పరిధి లోని కోనేటి పురం గ్రామం లోని సోమ్లా తండా దిగువన ఉన్న గుట్టల ప్రాంతం లో ఉపాధి కూలీలు పని కోసం ఆరు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి పనులు చేసుకుని తిరిగి రావడం జరుగుతుంది. ప్రతిరోజు సుదీర్ఘ ప్రాంతాలకు నడుచుకుంటూవెళ్లిపనులుచేయడం ఇబ్బందిగా ఉందన్నారు. సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా కూలీలతో నిర్బంధంగా పనులు చేయించడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. కూలీలకు టెంట్లు మంచినీళ్లు గాని మెడికల్ కిట్టు కనీస వసతులు కనిపించకుండా కూలీల కు ప్రమాదాలు జరిగిన పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. కూలీలకు 200 పని దినాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కూలీలకు కనీసం 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. లేనిచో ఈ నెల 27వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య రాము రేణమ్మ శీను భాగ్యమ్మ శంకర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం పీర్లబండ తండా కు చెందిన శంకర్ బతుకుదేరువు కోసం హైదరాబాద్ వెళ్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడి రెండు కాళ్లు పనిచేయకుండా కావడంతో కుటుంబం గడవక దీనస్థితిలో గడుపుతున్నారు. యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యా నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి బాధితునికి అండగా ఉంటానని భరోసానిస్తూ గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ద్వారా బాధితునికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యా నాయక్, మొగులయ్య, గణేష్, కరణ్,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న చేయత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలం పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన బోయ పెద్ద కురుమన్న నిన్న సాయంత్రం హమాలి పని కై వెళ్లి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. అదేవిధంగా శ్రీరంగాపురం మండల అంబేత్కర్ కాలానికి చెందిన జల్లాపూర్ పోషయ్య నిన్న సాయంత్రం ఆరోగ్యంతో మరణించడం జరిగినది.ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియుమండలకాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ ఆధ్వర్యంలోమండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్ ఎస్సీ సెల్ నాయకులు ఆశన్న చేతులమీదుగా ఒక్కొక్క కుటుంబానికి 5000 వేల రూపాయల చొప్పునఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది.మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, ఎస్సీ సెల్ నాయకులు ఆశన్న రాఘవేందర్ ,రాముడు, రాజు, కృష్ణయ్య, శ్రీరంగాపూర్ సింగల్ విండో డైరెక్టర్ వాసు దేవా రెడ్డి, కురుమన్న, కాంగ్రెస్ నాయకులు తోట నవీన్ కుమార్, బిచ్చన్న నాయుడు, పులిసి శేఖర్, బాలు రాజు, ధర్మ రాజు,తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జూన్ 8 న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ**





**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు లో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్ లో వచ్చే నెలలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడునని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు జూన్ 8న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా , పరిష్కారం పొందేలా చూడాలని, రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో కేసులను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్ కంపోండబుల్, సైబర్ క్రైమ్స్ , హిట్ అండ్ రన్ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయణపేట టౌన్, రూరల్, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ఎక్సైజ్ నారాయణపేట, కోస్గి, మరికల్, ధన్వాడ, మక్తల్, కృష్ణ, ఇతర స్టేషన్ లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని టార్గెట్ గా ఇచ్చారు. ఎక్సయిజ్ శాఖలో ఏమైనా పెండింగ్ కేసులు ఉంటే క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6500 వేల కేసులను టార్గెట్ గా న్యాయమూర్తి నిర్దేశించారు. ఈ సందర్భంగా జిల్లా డి.ఎస్.పి లింగయ్య మాట్లాడుతూ జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90% వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్ జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి, జిల్లాకు చెందిన సి.ఐ లు, అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన మార్కండేయ విలాసం





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ కళామండలి గ్రామ కమిటీ అధ్యక్షులు పంతులు గోరంట్ల మల్లేష్ అధ్యక్షతన ప్రదర్శించిన చిరుతల శ్రీ మార్కండేయ విలాసం నాటకం జనాల్ని అలరించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ హాజరై తిలకించారు. కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీ సీరియల్స్, చరవాణి, ప్రస్తుతం ప్రజా జీవితంలో ఒక భాగం అయ్యాయని ప్రాచీన కళలు అంతరించిపోతున్న తరుణంలో ఈ మధ్యకాలంలో గ్రామీణ జానపద కళలకు ఊపిరి పోస్తున్న బూర్గుపల్లి గ్రామానికి చెందిన కళాకారులు వారిని ప్రోత్సహిస్తున్న ప్రజలను అభినందించారు. అనంతరం కళాకారుల కోరిక మేరకు మాయల ఫకీర్ ఏకపాత్ర అభినయం కొన్ని డైలాగులు చెప్పి ప్రజలను ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, పంతులు గోరంట్ల మల్లేష్, మాజీ ఇంచార్జ్ సర్పంచి కృష్ణకుమార్, గొడుగు శంకరయ్య, పెద్ద నరసింహులు, గోరంట రామకొండ, కలకోటి వెంకటేష్, రామచంద్రయ్య, చెన్నకేశవులు, రామస్వామి, దుర్మయ్య పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి మాత జయంతి మహోత్సవం





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో శనివారం వాసవి మాత జయంతి మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వైశాఖ శుద్ధ దశమి అమ్మవారి జయంతిగా జరుపుకుంటారు, జయంతి మాసం సందర్భంగా వేకువజామున వాసవి మాత అభిషేకం అనంతరం గీతా పారాయణం హనుమాన్ చాలీసా పటణం అమ్మవారి పల్లకి సేవను నిర్వహించారు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు, పల్లకి సేవ అనంతరం సామూహిక కుంకుమార్చన వాసవి మాత పారాయణ పఠనం జరిగింది, అనంతరం వాసవి మాత డోలాహరణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు ఉత్సవాలకు హాజరయ్యారు, ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ ఆలయ చైర్మన్ రమేష్ బాబు భోజన ప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, కోశాధికారి శివా జగదీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంప శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అశోక్, అవోప అధ్యక్షుడు సతీష్ గుప్తా, మహిళలు, ఆర్యవైశ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మే 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పగటి బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ను సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎన్.యం. ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసేవిధంగా తహాశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచెవిధంగా చూడాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని అవసరమైన చోట స్క్రైబ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి మాట్లాడుతూ మే, 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలో వనపర్తి జిల్లా నుండి 6134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 3978 ఉండగా ,ద్వితీయ సంవత్సరం 2156 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుండి 12.00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహసిల్దార్ కిషన్ నాయక్, డి.యం. ఆర్టీసీ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులు కేటాయించాలి

**పాలమూరు మేజర్‌న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాబోయే నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని తెలిపారు. మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్తు, వంటి మౌలిక సదుపాయాలను పూర్తి చేయడానికి నిధుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరుగుతున్న పనులకు పాఠశాల స్థాయిని బట్టి మంజూరైన నిధులలో 25 శాతం కాకుండా ముందుగానే 100 శాతం శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తయ్యే విధంగా పర్యవేక్షించాలని, పాఠశాలల ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు మరియు ఉచిత పుస్తకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్ మరమ్మతుల కోసం రెండు గంటలు అంతరాయం : విద్యుత్ ఏఈ సంతోష్

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యాత్ అధికారుల సూచనల మేరకు నేడు 33 /11కేవి లైను ఉదయం 8 గంటల నుండి 10గంటల వరకు వరకు లైను మరమ్మత్తులు జరుగుతున్నాయి నవాబ్ పేట విద్యుత్ ఏఈ సంతోష్ సూచించారు. నవాబ్ పేట సబ్ స్టేషన్ పరిధి లో గ్రామాలు అయిన నవాబ్ పేట యన్మంగండ్ల రుక్కంపల్లి కొండాపూర్ గురుకుంట దరిపల్లి దయాపంతులపల్లి హాజిలాపూర్ గ్రామాలలో ఉదయం రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుంది అని విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులతో వాగ్దేవి విజయకేతనం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో నిర్వహించిన ఎప్సెట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. శనివారం కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, అఖిల అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్రస్థాయి 2039 వ ర్యాంక్, అన్విత ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయి 2243 వ ర్యాంక్, నవ్య శ్రీ రాష్ట్రస్థాయి 2528 వ ర్యాంక్, వంశీకృష్ణ రాష్ట్రస్థాయి 2541 వ ర్యాంక్, వై. స్వాతి రాష్ట్ర స్థాయి 3478 వ ర్యాంక్, కీర్తన రాష్ట్రస్థాయి 4893 వ ర్యాంక్ , శశాంక్ రాష్ట్రస్థాయి 6,197 వ ర్యాంక్, కావ్య రాష్ట్రస్థాయి 6632 వ ర్యాంక్, సాయి దీపిక రాష్ట్రస్థాయి 8152 వ ర్యాంక్, సభ ఫాతిమా రాష్ట్రస్థాయి 8438 వ ర్యాంక్, భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి 8760 వ ర్యాంక్, వైష్ణవి రాష్ట్రస్థాయి 9661 వ ర్యాంక్, సాధించారు. వీరితోపాటు 15 వేల ర్యాంకులోపు 22 మంది విద్యార్థులు 20వేల ర్యాంకులోపు 29 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు .సాధించాలనే సంకల్పం విద్యార్థులైతే సాధింప చేసే సమర్థత మాది అంటూ అధ్యాపకులు అందరూ కూడా ఎంతో కష్టపడి నాణ్యమైన విద్యను అందించి ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు సంతోషంగా ఉందని అధ్యాపకులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, కోట్ల శివకుమార్, నాగేందర్, మేఘ్య నాయక్, నరేష్, సతీష్ రెడ్డి మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు వేగవంతం చేయాలి - డిసిఓ స్వామి కుమార్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి వరి కొనుగోలు వేగవంతం చేసి రైతులు తెచ్చిన అన్ని వడ్లను కొనుగోలు చేయాలని డిసిఓ స్వామి కుమార్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. వడ్ల తేమశాతం 14 ఉండేలా చూసుకొని కొనుగోలు చేయాలని తెలిపారు మాయిచ్చర్ మీటరు చూడగా తేమ శాతం 18, 19 వస్తున్నాయి . మరొక రైతువి తేమశాతం చూడగా 45 శాతం. రావటం జరిగిందని వర్షం వచ్చే సూచన ఉండడంతో రైతులు జాగ్రత్తగా వరి ధాన్యం తడవకుండా కవర్ల ద్వారా కప్పి జాగ్రత్త లు పాటించి కొనుగోలు చేయవలసిందిగా సంబంధిత ఇన్చార్జిలకు సూచించారు. ఏపీఎం నిరంజన్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండల పరిధిలోని ఐకెపి కేంద్రాలలో పెద్దూరు, గట్టునెల్లికుదురు,నడిగడ్డ,తెలకపల్లి తదితర గ్రామాల్లోని నాలుగు కేంద్రాల్లో మొత్తం 4010 బస్తాల ద్వారా 1 604 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంకా కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే రైతులు పూర్తిగా తేమశాతం 14 ఉంటే తీసుకొని రావాలని డిసిఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ స్వామి కుమార్, తహసిల్దార్ పాండు నాయక్, ఏపీఎంలు బి.నిరంజన్, ప్రభాకర్, సీసీ నరసింహ, వీవోఏ ఫర్హాద్ బేగం రైతులు తిరుపతయ్య. కేశవులు. పాల్గొన్నారు

## కన్నుల పండుగల కన్యకాపరమేశ్వరి జయంతి





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ఆవోప ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో శనివారం వాసవి మాత జయంతి వేడుకలను అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా శ్రీ సత్య సాయి భక్త బృందంచే నగర సంకీర్తన, సుప్రభాత సేవ నిర్వహించారు. ఏడాదికి ఒకసారి మాత్రమే నిర్వహించే మూలవిరాట్ క్షీరాభిషేకం అనంతరం నవవిధఫల రసాభిషేకం జరిపారు. వందలాదిగా తరలివచ్చిన ఆర్యవైశ్య మహిళలు, భక్తులచే కుంకుమార్చన, వాసవి పారాయణం, కన్యకా పరమేశ్వరి డోలాహరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ శివకుమార్, దేవాలయ అధ్యక్షులు చంద్రయ్య, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ కేసులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి



**పాలమూరు మేజర్‌న్యూస్:** క్రిమినల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఏ పెట్టి, ఎన్ ఐ యాక్ట్, భూ తగదా, సివిల్ కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి తెలిపారు. జూన్ 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్ ఆదాలత్ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్,ఎస్పీ హర్షవర్ధన్ లతో ఏర్పాటుచేసిన కోఆర్డినేషన్ మీటింగులో ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా కోర్టులో ఇన్సూరెన్స్ కంపెనీ స్టాండింగ్ కౌన్సిల్స్ తో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. మోటర్ వెహికల్ యాక్సిడెంట్ కేసులను అధిక మొత్తంలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని, కేసులలో ఉన్న కక్షిదారులను జూన్ 8 , 2024 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ కు తప్పక హాజరుకావలని, అవకాశాన్ని కక్షిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఇంచార్జి జిల్లా న్యాయా సేవా అధికార సంస్థ, జిల్లా కార్యదర్శి డి. ఇందిరా,ఇన్సూరెన్సు కంపనీ స్టాండింగ్ కౌన్సిల్స్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడారు. భోజన వసతి, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# మహిళా సంఘాలు బలోపేతం కావాలి

- ఏపీఎం బాలస్వామి
- ప్రభుత్వం పావుల వడ్డీ చెల్లించాలి
- మహిళా సంఘాలు డిమాండ్



**లింగాల, మేజర్ న్యూస్:** మహిళలను చైతన్యపర్చి వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మండల మహిళా సమాఖ్య పనిచేస్తున్నదని ఏపీఎం బాలస్వామి అన్నారు. లింగాల గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు పోల మంగమ్మ అధ్యక్షతన మహిళా సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. లింగాలలో 27 మహిళా సంఘాలు ఉన్నాయని వాటిలో 23 సంఘాలు చురుకుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతినెల 4 ,19వ తేదీల్లో జరిగే గ్రామైక్య సమావేశాలకి చిన్న సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని సూచించారు. గ్రామ సంఘాలు తరచుగా సమావేశమై సంఘ నిర్మాణం, వారి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలు పై చర్చించుకోవాలని సూచించారు. ప్రతి చిన్న సంఘానికి 10 లక్షలు లోన్ ఇవ్వడం జరిగిందని, ఎనిమిది సంఘాలు శ్రీనిధి రుణాలు తీసుకున్నారని వెల్లడించారు. పొదుపు సంఘాల పురోగతిని ఎప్పటికప్పుడు లోక్‌యాప్‌లో పొందుపరిచాలని బుక్ కీపర్లు ఆదేశించారు. మహిళా సంఘాల అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోగతి చెందుతుందన్నారు. పొదుపు చేసుకొని తమ జీవితాలు సుఖమైన చేసుకోవాలని కోరారు. మహిళా సంఘాలు ప్రతినెల పొదుపు చేస్తూ తాము తీసుకున్న రుణాలను సకాలంలో కాలంలో చెల్లిస్తున్నారని కాబట్టి ప్రభుత్వం పావుల వడ్డీని వెంటనే జమ చేయాలని మహిళా సంఘాల మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు పోల మంగమ్మ, ప్రధాన కార్యదర్శి గీత, కోశాధికారి పెంటమ్మ, సీసీ యాదగిరి, వివో ఏ యశోద తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు అంకితభవంతో విధులు నిర్వర్తిస్తే గుర్తింపు తప్పక వస్తుంది

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో గడిచిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లా పోలీసు యంత్రాంగం నిర్విరామంగా కృషి చేసినట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈరోజు ఉదయం జిల్లా పోలీస్ అధికారులకు, స్పెషల్ పార్టీ, ఎస్బి ,టాస్కోఫర్స్ పోలీసులను ఎస్పీ అభినందించి రివార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబంది అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వర్తించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినందున జిల్లా పోలీసులను హెూంగార్డ్ ఆఫీసర్ నుండి పై స్థాయి అధికారి వరకు అందరిని ఎస్పీ అభినందించడం జరిగింది. ఇదే ఉత్సాహంతో జిల్లా పోలీసులు బాగా పనిచేసి నారాయణపేట జిల్లాకు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేంద్రుడు, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఆర్ ఐ నరసింహ, ఎస్ ఐ లు సునీత, శివ శంకర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

- నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవు - సహాయ వ్యవసాయ సంచాలకులు. యశ్వంత్ రావు





**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలనీ. సహాయ వ్యవసాయ సంచాలకులు యశ్వంత్ రావు అన్నారు శనివారము మండలంలోని లాల్ కోట. పర్దిపూర్. వడ్డేమాన్. చిన్నచింతకుంట గ్రామాలలోని విత్తన దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు యశ్వంతరావు. మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన స్టాకు రిజిస్టర్ ,బిల్ బుక్ లను పరిశీలించారు, విత్తనాల స్టాకు ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను రైతులకు ఎం.ఆర్ .పి ధరలకే విక్రయించాలని సూచించారు. రైతులకు రశీదులను తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు .నకిలి విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసార ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతు సోదరులు సరైన అవగాహన కలిగి ఉండాలి తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొంద వచ్చున్నారు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలనీ. గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని ఆయన తెలిపారు బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్.టి పత్తి విత్తనాలకు జిఈఏసి (జిఈఎసి) అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం అమ్మడం నేరము. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలనీ లూజుగా ఉన్న సంచులు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్నవిత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదనీ ఆయన తెలిపారు బీటీ కాటన్ విత్తన ప్యాకెట్లపై జిఈఏసి అప్రూవల్ నెంబర్ తేదీ మరియు సదరన్ జోన్ అనగా తెలంగాణ రాష్ట్రంలో సాగు చేయుటకు అనువైనదో కాదో విత్తన పాకెట్ పై ఉన్న సమాచారంలో సరి చూసుకోవాలనీ తెలిపారు విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని ఆయన తెలిపారు

# అంబట్ పల్లి సర్పంచ్ పదవిని ఎస్సీలకు రిజర్వుచేయాలి

- 50 ఏళ్లుగా సర్పంచ్ పదవి కేటాయించకుండా దూరం చేసి అన్యాయం చేశారు
- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య



**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని రానున్న గ్రామ పంచాయితి ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వు చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య డిమాండ్ చేశారు. శనివారం దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాల పరిమితి (రెండు పర్యాయాలు) రిజర్వేషన్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం తగదని అన్నారు. కొత్త రిజర్వేషన్ తోనే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం వల్ల తమలాంటి గ్రామాలకు న్యాయం జరుగుతున్నదని అన్నారు. 1959 అక్టోబర్ 11న నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ షాద్ నగర్ మొదటి పంచాయతీ సమితిని లాంచనంగా ప్రారంభించగా అప్పటినుంచి ఇప్పటివరకు మండలంలోని అతిపెద్ద గ్రామమైన అంబట్ పల్లి సర్పంచ్ పదవి ఎస్సీలకు రిజర్వ్ చేయకపోవడం దురదృష్టకరమని, ప్రతిసారి తమకు అన్యాయమే జరుగుతుందని వాపోయారు. అంబటి పల్లి గ్రామపంచాయతీకి 1975లో విశ్వేశ్వర శర్మ (ఓసి) ఆరు నెలలపాటు సర్పంచ్ గా వ్యవహరించారని తెలిపారు. 1975 నుంచి 1985 వరకు రెండు పర్యాయాలు పదేళ్లపాటు అర్జున్ రావు (ఓసి) సర్పంచ్ గా పనిచేశారు.1990-95 వరకు వీరన్న గౌడ్,1995 -2001 సరస్వతమ్మ, 2001-2005 మోహన్ రాజ్ లు బీసీ సామాజిక వర్గం నుంచి 15 ఏళ్ళ పాటు సర్పంచులుగా తమ బాధ్యత నిర్వర్తించారు. 2006 నుండి 2013 వరకు ఆంజనేయులు ఎస్టి సామాజిక వర్గం నుండి సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు. 2011జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలు పురుషులు 187, మహిళలు 202 మొత్తంగా 389 (ఈ జనాభా ఇప్పటికి పెరిగింది)మంది ఎస్సీ ఓటర్లు ఉన్నప్పటికీ 129 మంది ఉన్న ఎస్టీలకు రిజర్వ్ చేశారని తమకు అవకాశం కల్పించాలని అధికారులను కోరిన పట్టించుకోలేదని విమర్శించారు. 2013 -2018 వరకు నాగవాణి, 2019- 23 వరకు రవిశంకర్ బీసీ సామాజిక వర్గం నుండి 10 ఏళ్ల పాటు సర్పంచులుగా పనిచేశారు. గ్రామపంచాయతీలో రోస్టర్ విధానంలో రిజర్వేషన్లు నిర్ణయిస్తారని ప్రతి ఐదేళ్లకు ఒకసారి సామాజిక వర్గాల రిజర్వేషన్లు మారుతుంటాయని చట్టాలు చెబుతున్నాయని గుర్తుచేశారు. జనాభా ప్రతిపాదికన చూసిన 2024 లో సుమారు 500 వరకు ఎస్సీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 350 మంది ఓటర్లు ఉంటేనే ఎస్టీలకు గ్రామ పంచాయితి ఇస్తున్నారు. అలాంటిది మా గ్రామంలో ఎస్సీ ఓటర్లు 500 వరకు ఉన్నప్పటికీ అంబటిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం గత 50 ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఇప్పటివరకు ఎస్సీలకు రిజర్వ్ చేయబడలేదని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాలు, అట్టడుగులో ఉన్న తక్కువ ప్రాతినిధ్యం మరియు ప్రత్యేక రక్షణ అవసరమని వివిధ వర్గాలకు రాజకీయాల్లో భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల కారణంగా నేటికీ అంబటిపల్లి సర్పంచ్ పదవి ఎస్సీలకు కేటాయించకుండా దూరం చేసి అన్యాయం చేశారని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు అశోక్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి గాయాలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** నడుచుకుంటూ వెళ్తున్న స్వామి అనే వ్యక్తిని గోపాల్పేటకు చెందిన గొల్ల శీను తన మోటార్ సైకిల్ ను వేగంగా అతి జాగ్రత్తగా నడిపి గాయాలకు గురి చేసిన సంఘటన గోపాలపేట మండల కేంద్రంలో జరిగింది ఎస్ఐ హరిప్రసాద్ తెలిపిన వివరాల మేరకు వనపర్తికి చెందిన గంధం స్వామి గోపాలపేటలో ఉన్న అక్క బొల్లి లక్ష్మిని పలకరించడానికి వచ్చి ఇంటి నుండి బహిర్భూమికి వెళ్ళుచుండగా గోపాల్పేటకు చెందిన గొల్ల శీను తన మోటార్ సైకిల్ పైన అటు నుంచి వచ్చి అతి జాగ్రత్తగా వేగంగా నడిపి ఢీకొట్టడంతో తలకు ముఖానికి గాయాలు కావడంతో అతనిని వెంటనే వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారని బాధితుడు అక్క లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# లోక్‌సభ స్ఫూర్తితో ఎమ్మెల్సీ స్థానంపై బీజేపీ గురి

- పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.
- నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు, కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికపై బీజేపీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. విజయమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. మండలిలో తమ బలం పెంచుకునేందుకు ఈ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భావిస్తోంది. పట్టభద్రులను తమ వైపునకు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తోంది. మండలిలో పట్టభద్రుల గళం వినిపించేందుకు బీజేపీని గెలిపించాలని కమలదళం ఓట్లు అభ్యర్థిస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో మధిర నియోజకవర్గం కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 తారీఖున జరిగేవరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గత ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోటీ చేసిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మండలకి పంపించాలని కోరారు.కమలదండు ప్రేమేందర్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు.ప్రేమేందర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే ఒకే సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం, వివాద రహితుడిగా, ఈ మూడు ఉమ్మడి జిల్లాలకు సుపరిచితుడు కావడం, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూడటం తదితర అంశాలు ఈసారి కలిసొస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, మేధావులు, నిరుద్యోగ యువత బిజెపికే ఓటు వేసి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని మండలికి పంపించాలని కోరారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు రెండు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రజల అభివృద్ధికి ఎలాంటి సంక్షేమం చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ 200 రోజులు గడిచిన ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమి నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. మండలి పట్టభద్రుల సమస్యల గురించి గొంతు ఎత్తి ప్రశ్నించాలంటే బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, పట్టణ నాయకులు పెరుమాళ్ళపల్లి విజయరాజు పాపట్ల రమేష్, చిలువేరు సాంబశివరావు, రావిశెట్టి నాగేశ్వరావు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## విదేశాల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 18:** 2024–25 సంవత్సరానికి ఖమ్మం జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఎన్. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పి.హెచ్.డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31లోగా https://overseas.tribal.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకుని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

## విత్తనాలు ఎరువులు పురుగు మందులు నాణ్యమైనవి అందించాలి.. సిఐ తిరుపతిరెడ్డి





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మే18)వ్యవసాయ దారులు ఏరువాక సాగుతున్న తరుణంలో వర్షాలు ముందుగానే రావటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.దుక్కులు దున్నుకొని విత్తనాల కోసం ఎదురుచూస్తున్న రైతులు.ఈ సమయంలోనే మేలైన విత్తనాలు రైతులు ఎన్నుకోవాలని సింగరేణి సిఐ తిరుపతి రెడ్డి రైతులకు సూచించారు. విత్తనాలమే షాపులలో రైతులు తీసుకున్న విత్తనాలకు సరైన రసీదు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు,అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి పెట్రోల్ బంకు సమీపంలో ఆర్యే అగ్రి ప్రొడక్ట్స్ విత్తనాలు, పురుగుమందుల దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయం ఆధారంగా ఈ ప్రాంత ప్రజల జీవనం సాగిస్తారని నాణ్యమైన సరుకులు అందించి వారి శ్రమకు సరైన ప్రతిఫలం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి, షాప్ యజమానులు కృష్ణ, రాజు,నాయకులు దేవులా నాయక్,లాలు నాయక్, భగవాన్ లాల్, కృష్ణ,శోభన్ బాబు,బాలు నాయక్, బాబులాల్,శివ నాయక్ రైతులు నాగేశ్వరావు మంగీలాల్, రవి,రాంసింగ్, పర్షాబిచ్చ, మంగ్యా, పతియ్య,బాన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పునః ప్రారంభం లోగా పనులు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ఖమ్మం, సూర్య బ్యూరో మే 18:** అమ్మ ఆదర్శ పాఠశాలల లలోక్రింద పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, పాఠశాలల పునః ప్రారంభం లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 753 పాఠశాలలు రూ. 2138.623 లక్షల వ్యయ అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తికి గాను రూ. 518.5 లక్షలు అడ్వాన్స్ గా చెల్లించామన్నారు. ఇట్టి పాఠశాలల్లో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేసి, ఇప్పటికి 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామన్నారు. 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉండగా, 102 పాఠశాలల్లో పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా, ఇంకనూ పనులు ప్రారంభించని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి, పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు రోజువారి పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జెడ్ పి సిఇఓ వి వినోద్, పి.ఆర్. ఎస్. ఇ. చంద్రమౌళీశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పి.ఆర్. ఇ.ఇ. లు వెంకట రెడ్డి, కెవికె. శ్రీనివాస్, ఇ. ఇ. టిడబ్ల్యు ఐడిసి నాగశేషు, మండల విద్యా శాఖ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకు బండికి పెరుగుతున్న మద్దతు

- 5వ రోజుకు చేరిన నిరసన
- మద్దతు తెలిపిన అఖిలపక్షం నాయకులు
- ఇల్లందు లారీ యూనియన్ సంఘీభావం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

బతుకు బండిని రోడ్డు ఎక్కించాలంటూ లారీ ,టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగుతున్న నిరసన కార్యక్రమం శనివారం ఐదో రోజుకు చేరుకుంది. ఇల్లందు లారీ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలపగా, అఖిలపక్షం నాయకుల నుంచి మద్దతు లభించింది. ఆర్ సి హెచ్ పి ని నిలిపివేసి రోడ్డు మార్గం ద్వారా బొగ్గును తరలించాలని, స్థానిక లారీలకు 40 శాతం బొగ్గును ఇవ్వాలని యూనియన్ వారు కోరుతుండగా. సింగరేణి యాజమాన్యం మాత్రం నిలిపివేయడం కుదరదని ఖరాకండిగా చెప్పడంతో, యాజమాన్యంతో పలు దఫాలుగా జరిగిన చర్చలు సైతం విఫలమయ్యాయి. తగ్గేది లేదంటూ లారీల యజమానులు, సింగరేణి యాజమాన్యం భీష్మించుకు కూర్చోవడంతో సమస్య కొలిక్కి రావడం లేదు.



సింగరేణి వలన భూములు కోల్పోయిన కూడా అధైర్య పడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని ఉద్దేశంతో అప్పులు చేసి లారీలు కొనుగోలు చేశామని, భూములు తీసుకున్న రోజు ఉన్న మాటలు నేడు సింగరేణి యాజమాన్యం విస్మరించడం బాధాకరమని, భూ నిర్వాసితులుగా తమకు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరసన కార్యక్రమం ఆగదని యజమానులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి రమేష్ రెడ్డి,పి.ఎల్ ప్రసాద్, కోటిరెడ్డి,షేక్ కీజర్, నజీర్ బాబు, షేక్ లియాఖత్,ఐ.శ్రీనివాసరావు,మునీర్,కోట మోహన్ రావు, సూరిబాబు,వేముల విశ్వనాధం, మౌలాలి,దాసు,మిరియం మధు,మస్తాన్, అన్వర్, రెహమాన్ , చెరుకుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారతీయ విద్యార్థులకు యూనివర్శిటీ ఆఫ్ గ్వెల్ఫ్ స్కాలర్‌షిప్‌లు

## - భారత్‌లో ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు



హైదరాబాద్, 15 మే 2024: కెనడాలోని అత్యుత్తమ యూనివర్శిటీలలో ఒకటైన అంటారియోలోని గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం భారతీయ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేస్తుంది. కెనడా బయట నుంచి ప్రవేశం పొందే అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 'కెనడా ప్రెసిడెంట్ స్కాలర్షిప్' కింద రెండు వేల డాలర్లు అందజేయనున్నారు. భారతదేశానికి చెందిన విద్యార్థులు ఐదు కీలక కోర్సులపై ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. ఈ సందర్భంగా గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం అధ్యక్షురాలు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ షార్లెట్ యేట్స్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రతినిధులు ఈనెల 17 నుంచి 26వ తేదీవరకు భారతదేశంలో ఉంటారన్నారు. అర్హత కలిగిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్పాట్ అడ్మిషన్ అందించనున్నామని తెలిపారు. మరింత సమాచారం కోసం .లో సంప్రదించాలన్నారు. విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు వస్తారని భావిస్తున్నామని తెలిపారు. ఈ స్కాలర్షిప్తో పాటు 5,500 నుంచి 9,500 డాలర్ల మధ్య విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ ఎంట్రన్స్ స్కాలర్షిప్ అందించనున్నామని పేర్కొన్నారు. ఇది అత్యుత్తమ అకడమిక్ విజయానికి గుర్తింపుగా మొదటిసారి పోస్ట్ సెకండరీ అధ్యయనాలలో ప్రవేశించే అంతర్జాతీయ విద్యార్థులకు ఇవ్వబడుతుందన్నారు. కెనడా ప్రెసిడెంట్ స్కాలర్షిప్ అందించడంతో పాటు అంతర్జాతీయ అండర్ గ్రాడ్యుయేట్, అంతర్జాతీయ మాస్టర్స్ విద్యార్థులకు అన్ని రకాలుగా సపోర్ట్ ఉంటుందన్నారు. అంతర్జాతీయ పీహెచ్డీ విద్యార్థుల మొదటి సంవత్సరం అధ్యయనం కోసం రెసిడెన్సీ హామీ ఇస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్కు మించి మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలను అందిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థుల గ్రాడ్యుయేట్ అయ్యే వరకు సమర్థవంతమైన సపోర్ట్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం గ్వెల్ఫ్ నగరంలో ఉందన్నారు. ఇది కెనడాలోని మొదటి మూడు సురక్షితమైన నగరాలలో ఒకటన్నారు. టొరంటో నుంచి గంట దూరం మాత్రమేనన్నారు. ఈ విశ్వవిద్యాలయం ప్రపంచంలో ఉన్న ఏడు ఖండాల లో ఆరింటిలోని 140 దేశాల నుంచి విద్యార్థులు వస్తున్నారని తెలిపారు. గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం కెనడా – ఇండియా నెట్వర్క్ను ప్రోత్సహిస్తుందన్నారు. కెనడా ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న గ్లోబల్ థాట్ లీడర్ ఇన్ రెసిడెన్స్ ప్రోగ్రామ్, రచయిత, మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ను గత సంవత్సరం క్యాంపస్కు తీసుకువచ్చిందని తెలిపారు. కెనడాలోని భారత హైకమీషనర్ హిస్ ఎక్సలెన్సీ సంజయ్ కుమార్, ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య స్వామినాథన్తో సహా ఈ విశ్వవిద్యాలయం గత సంవత్సరం ఇతర భారతీయ ప్రముఖులకు కూడా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. కెనడా ఇండియా రీసెర్చ్ సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ ఎంగేజ్మెంట్ (సీఐఆర్సీఎల్ఈ)కి, భారతదేశంలో విద్యనభ్యసిస్తున్న భారతీయ సహచరులతో సహకరిస్తున్న అనేక మంది పరిశోధకులకు నిలయంగా భారతదేశంతో గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం పరిశోధన సంబంధాలను కలిగి ఉందన్నారు. యూనివర్శిటీ ఆఫ్ గ్వెల్ఫ్లో వెటర్నరీ మెడిసిన్లో ప్రొఫెసర్ అయిన డాక్టర్ పర్వీష్ మదన్ ప్రస్తుతం ద్వైపాక్షిక పరిశోధన సంబంధాలను ప్రోత్సహించడానికి శాస్త్రి ఇండో–కెనడియన్ ఇన్స్టిట్యూట్కు అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. తదుపరి తరం ప్రపంచ ఆలోచనా నాయకులకు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన ఆలోచనలు, జ్ఞానం మార్పిడికి భారతీయ సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు.

**గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం గురించి...** గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం కెనడా అగ్ర సమగ్ర, పరిశోధన ఇంటెన్సివ్ విశ్వవిద్యాలయాలలో ఒకటి. ఇది 1964లో స్థాపించబడింది. ఈ విశ్వవిద్యాలయం 150 సంవత్సరాల నాటి ఆవిష్కరణలు, శ్రేష్ఠతతో ఖ్యాతిని పొందింది. భౌతిక, జీవిత శాస్త్రాలు, కళలు, మానవీయ శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, వ్యాపారం, వ్యవసాయం, పశువైద్య శాస్త్రాలు ఇలా అనేక విభాగాలలో అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ అధ్యయనాలతో సహా 100 పైగా మేజర్లను అందిస్తుంది. అనుభవజ్ఞులు, అవార్డు గెలుచుకున్న అధ్యాపకులు, ప్రత్యేక రంగాలలో ఏకాగ్రతతో కూడిన అధ్యయనంతో విస్తృత ఎత–ఆధారిత అభ్యాసంలో బలమైన పునాదిని అందించడానికి కట్టుబడి ఉన్నారు. అర్బన్ హబ్లు, గ్రామీణ కమ్యూనిటీలలో విస్తరించి ఉన్న యూ ఆఫ్ జీ మూడు విభిన్న క్యాంపస్లలో దాదావు 30,000 మంది విద్యార్థులు చదువుతున్నారు.

# హెచ్ఎస్బీలో గ్యారెంటీడ్ ఇంటర్న్‌షిప్, మెంటర్‌షిప్‌లతో ఎంబీఏ ప్రోగ్రామ్




హైద్రాబాద్, మేజర్ న్యూస్: విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో హరి శంకర్ సింఘానియా స్కూల్ ఆఫ్ బిజినెస్ (హెచ్ఎస్బీ) ప్రొడక్ట్ మేనేజ్మెంట్లో స్పెషలైజేషన్తో రెండేళ్ళ ఎంబీఏ ప్రోగ్రామ్ను అందిస్తుంది. ప్రతిష్టాత్మకమైన కార్పొరేట్లు, స్టార్టప్ల హామీతో కూడిన ఇంటర్న్షిప్లతో పాటు కార్పొరేట్ నాయకుల మార్గదర్శకత్వం కూడా ఉంటుంది. ఇది వృత్తిపరంగా, వ్యక్తిగతంగా వృద్ధిని ప్రోత్సహిస్తుంది. 30 పైగా కంపెనీలతో భాగస్వామ్యం కలదు. విద్యార్థులు అస్సెంచ్యూర్, ఇన్ఫో ఎడ్జ్, మేక్ మై ట్రిప్ వంటి ప్రముఖ కంపెనీల నుంచి కనీసం లక్ష నెలవారీ స్టైఫండ్తో రెండు నెలల ఇంటర్న్షిప్ ఉంటుంది. ఈ ఇంటర్న్షిప్లు ఏవైనా ఇంటర్న్షిప్లు మాత్రమే కాదు. ఇవి కేవలం హెచ్ఎస్బీ విద్యార్థులకు మాత్రమే. అదనంగా.. విద్యార్థులు స్టార్టప్లతో నాలుగు నెలలు లైవ్ ప్రాజెక్టులో నిమగ్నం అవుతారు. అమూల్యమైన, ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. ఇంటర్న్షిప్లు, మెంటర్షిప్ల ఈ ప్రత్యేక సమ్మేళనం ఉత్పత్తి నిర్వహణ, అంతకు మించి విజయవంతమైన కెరీర్లకు అవసరమైన నైపుణ్యాలను కలిగి ఉంటుంది.హెచ్ఎస్బీ ప్రోగ్రామ్ ద్వారా అందించే ఇంటర్న్షిప్లు, లైవ్ ప్రాజెక్టు వివిధ పరిశ్రమలలో విభిన్నమైన ఉత్పత్తి ఫేసింగ్ పాత్రలను కవర్ చేస్తాయి. ఇది గొప్ప అభ్యాస వాతావరణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. హెచ్ఎస్బీ తన నెట్వర్క్ను విస్తరించడం, పాఠ్యాంశాలను మెరుగుపరుచుకోవడం చేస్తుందన్నారు. ఇది విజయాన్ని సాధించడమే కాకుండా ఇతరులకు స్ఫూర్తినిచ్చే దూరదృష్టి గల నాయకులను పెంపొందిస్తుందన్నారు. ఆవిష్కరణలకు, వ్యాపార దృశ్యంలో సానుకూల మార్పునకు శక్తిని ఇస్తుందన్నారు.

# 'ప్లాటినం'తో సమ్మర్ వెడ్డింగ్

## - ప్రసిద్ధి చెందిన ప్లాటినం లవ్ బ్యాండ్‌లు



హైదరాబాద్, మే 2024: 'వివాహం' అనేది జీవితం లో మరువురాని ఘట్టం. ప్రతి ఒక్కరూ వివాహాన్ని అంగరంగ వైభవంగా చేసుకుంటారు. అయితే, ఇప్పుడు సమ్మర్ సీజన్ నడుస్తుంది. ఈ సీజన్‌లో వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వివాహానికి ముందు ఎంగేజ్‌మెంట్ ఉంటుంది. ఈ ఎంగేజ్‌మె ంట్ కు ఉంగరాల్ను ఎంపిక చేస్తుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు తమ చిరస్మరణీయమైన 'ఐ డూ' క్షణాల కోసం ప్లాటినమ్‌లో ఏర్పాటు చేసిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను చాలా కాలంగా ఇష్టపడుతున్నారు. ఎందుకంటే, తెల్లని మెటల్, మన్నికతో పాటు ఆకర్షణకు ప్రసిద్ధి చెందింది. నటులు, సంగీత సంచలనాలు నిబద్ధతకు అంతిమ చిహ్నంగా ప్లాటినమ్ ను వాడుతున్నారు. ఇది ఎంతో మంది జంటలను ఆకర్షిస్తుంది. ప్లాటినం 95 శాతం స్వచ్ఛమైనది, మన్నికైనది. ఇది దాని స్వాభావిక ప్రకాశాన్ని ఎప్పటికీ విడవదు. సుదీర్ఘ కాలం ఆ ప్రకాశం ఉంటుంది. వజ్రాలకు, రత్నాలకు అనువైన సెట్టింగ్ దీని సొంతం. కార్టియర్,హ్యారీ విన్‌స్టన్, టిఫనీ కో., ఫ్రెడ్ లైటన్ తదితర ప్రముఖ డిజైనర్లు, ఆభరణాల బ్రాండ్‌లు ప్లాటినమ్‌ను బహుముఖ ప్రజ్ఞ, విలువైన రత్నాలను సురక్షితంగా ప్రదర్శించగల సామర్థ్యం కోసం ఇష్ట పడుతున్నాయి. ప్లాటినమ్‌లో ఆభరణాలను అమర్చడం వల్ల ఉంటుంది. ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమ, నిబద్ధతను సూచిస్తాయి. ఇది వ్యక్తుల అధునాతన అభిరుచులను ప్రతిబింబిస్తుంది. సెలబ్రిటీలు తరచూ సహజమైన తెల్లటి మెరువు కోసం ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను ఎంచుకుంటారు. ఇది వజ్రాలు, రత్నాల ప్రకాశాన్ని పెంచుతుంది. ప్లాటినమ్ ఎంగేజ్‌మెంట్ రింగ్‌లలు సెలబ్రిటీ జంటలను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇందులో అమర్చిన వజ్రాలు, రత్నాలను తరచుగా ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ గ్లోబల్ ట్రెండ్ ప్రభావంతో.. ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రపంచంలో ఒక ప్రముఖ ఎంపికగా నిలిచాయన్నారు. ఎంగేజ్‌మెంట్ ఉంగరాలు 'మోడరన్ వింటేజ్' సౌందర్యంతో సంప్రదాయ శైలులను సమకాలీన డిజైన్ అంశాలతో మిళితం చేస్తుందన్నారు. 'త్రీ స్టోన్' లేదా 'ట్రినిటీ' రింగులు, ప్లాటినమ్‌లో సెట్ చేసిన విభిన్న రాతి ఆకారాలు, శాశ్వతమైన ప్రేమకు ప్రతీక అన్నారు. 'టోయ్ ఎట్ మోయి' సెలబ్రిటీలు ఇష్టపడే శైలి, ప్లాటినం మన్నికను సూచిస్తుందన్నారు. కట్‌లు, రంగులు, బెస్పోక్ డిజైన్‌లు ప్లాటినమ్‌లో ఉన్నాయన్నారు. ఇందులో నీలమణి, టూర్‌మలైన్‌లు, పచ్చలు వంటి రత్నాలు, ఓవల్స్, అస్చర్స్, కుషన్‌ల వంటి ఫ్యాన్సీ కట్‌లు, ఎనామెల్, సిరామిక్, కలర్ రోడియం యాక్సెంట్‌ల వంటి ప్రత్యేక అంశాల మిశ్రమం అన్నారు. ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఐకానిక్ సెలబ్రిటీ ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను అన్వేషించండి మరియు ప్లాటినం లవ్ బ్యాండ్‌లతో మీ స్వంత 'ఐ డూ' క్షణం కోసం ప్రేరణ పొందండి! – ప్రియాంక చోప్రా: ప్రియాంక చోప్రా ఎంగేజ్‌మెంట్ రింగ్‌లో ప్లాటినమ్‌లో సెట్ చేసిన ఐదు క్యారెట్‌ల కుషన్–కట్ సెంటర్ డైమండ్ ఉంది – బెయోన్స్: లోరైన్ స్క్వార్ట్జ రూపొందించిన ఈ పచ్చ కట్ డిజైన్‌ను బియాన్స్ ఒక దశాబ్దం నుంచి ధరిస్తున్నారు. ఇది డైమండ్ 24 క్యారెట్లు, స్ప్లిట్ షాంక్ బ్యాండ్‌ను కలిగి ఉంది. అన్నీ ప్లాటినంతో సెట్ చేయబడ్డాయి. – అన్నే హాత్వే: అన్నే ఉంగరం ప్లాటినమ్‌లో అమర్చిన సన్నని వజ్రం పొదిగిన బ్యాండ్‌పై పచ్చ–కట్ సెంటర్ డైమండ్‌ను కలిగి ఉంది. ఉంగరాన్ని ఆమె భర్త (ఆయన కూడా ఆభరణాల రూపకర్త) సహ–రూపకల్పన చేశారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై లక్ష మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

## - ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం - స్వేచ్ఛ వ్యవస్థాపకుడు కిరణ్ చంద్ర

హైదరాబాద్, 18 మే 2024: ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఇంటర్న్‌షిప్ కల్పిస్తున్నట్లు స్వేచ్ఛ వ్యవస్థాపకుడు వై కిరణ్ చంద్ర తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్, గచ్చిబౌలి లోని స్వేచ్ఛ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఐఐఐటీ హైదరాబాద్, ఓజోన్టెల్ కమ్యూనికేషన్స్, మెటా సహకారంతో చేపట్టామన్నారు. స్వేచ్ఛ అనేది ఉచిత సాఫ్ట్‌వేర్, ఉచిత నాలెడ్జ్ ను అందించే లాభాపేక్ష లేని సంస్థ అన్నారు.ఈ వేసవిలో విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (), సమ్మర్ ఆఫ్ ఏఐపై ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలుగు భాషా కేంద్రీకృత లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్(ఎల్ఎల్ఎం) అభివృద్ధికి స్వేచ్ఛకు సహాయం చేస్తూనే.. ఏఐ నైపుణ్యాలతో సన్నద్ధం చేయనున్నామన్నారు. అనగానే అందరికీ చాట్ జీపీటీ గుర్తుకువస్తుంది. తెలుగులో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయా అన్న సందేహం సహజం! ఇంగ్లీషు భాష మినహాయించి ఇతర భాషలలో ఈ టెక్నాలజీ అందుబాటుకి సంబంధించి పరిమితులున్నాయి. భారతీయ భాషల విషయానికి వస్తే మరీ అంతంత మాత్రమే. మన భారతీయ భాషలలో సొల్యూషన్లు అందుబాటులోకి తీసుకురావాలనే ఆకాంక్షతో బయలుదేరిన స్వేచ్ఛ, స్వేఛ్ఛా చందమామ కథలు, సాధారణ పౌరులు సైతం యంత్రాలని తమ గొంతుకతో యంత్రాలతో సంభాషించేటువంటి పరిష్కారాలను ఇప్పటికే చూపింది. మరొక అడుగుగా ఒక పరిపూర్ణమైన తెలుగు భాషలో ఒక అంటే చాట్ జీపీటీ వంటి పరిష్కారాన్ని తయారు చేసే ప్రక్రియను ప్రారంభించింది. దీని సాధనకై ఒక లక్ష (శత సహస్ర యాగం) మంది ఇంజనీరింగ్, సాంకేతిక/ఇతర విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నది.ఇంగ్లీషు భాష ఒక రెసోర్స్ రిచ్ భాష అని, ఇతర భాషలలో ఈ తరహా సాఫ్ట్వేర్లను తయారు చేయటానికి సరిపడ డేటా ఉండదని



పాశ్చాత్య దేశాలలోని కంపెనీల మేధావులు వాదిస్తున్నారు! మూడువేల అయిదు వందల యేళ్ళ చరిత్ర కలిగిన తెలుగు భాషా, సంస్కృతి మన జానపదాలలో, కథలలో, పాటలలో, నుడికారాలు, మాండలీకాలలో, కళా రూపాలలో, ఉత్పత్తి క్రమంలో పాడే పాటలు తదితర రూపాలలో నిక్షిప్తమైఉంది. లక్ష మంది విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకి స్వేచ్ఛ, , , సంయుక్తంగా () సహకారంతో శ్రీకారం చుట్టాయి. ఈ ఇంటర్న్‌షిప్ తొలి బ్యాచ్ పదివేల మందితో ప్రారంభమయ్యింది. భాషా సుసంపన్నమైన మన తెలుగు సంపదను ఈ ఇంటర్న్‌షిప్‌లో ఒక్కో విద్యార్థి కనీసం యాభై మందిని కలిసి తమ ప్రాంతాలలో, వివిధ మాండలీకాలలో ఉన్న ఈ సంపదను డాక్యుమెంట్ చేసి, అలా రూపొందించన డేటా సెట్ల మీద ట్రెనింగును పొందనున్నారు. ఇది ప్రపంచంలోనే వినూత్నమైన ఒక విశిష్ట ప్రయోగం! ఈ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొనే విద్యార్థులకు లో నిష్ణాతులైన వారు తర్ఫీదునిస్తారు, నెలరోజుల పాటు ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేశిన వారికి సర్టిఫికెట్‌లను ఇవ్వనున్నారు.

# బిఎన్‌విపై ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందినటువంటి రామయ్య అనే వ్యక్తి ప్రమాద శాతం తన అర్థ బాడి చర్మం కాలిపోయింది. విషయాన్ని తెలుసుకున్న బి ఎన్ వి వై ట్రస్ట్ నిర్వాకులు ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయంను శనివారం అందజేశారు. బి ఎన్ వి వై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరూ యాదవ్ 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అంతేకాకుండా వారి యొక్క కుటుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. అలాగే అతను త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఐటీఐ మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కాలేజీల్లో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్, జోగులాంబ గద్వాల్ జిల్లా జిల్లా కన్వీనర్ ఎస్.వి.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2024%-%25,2024-26వ విద్యా సంవత్సరంలో ఎన్సివిటి పాట్రన్ క్రింద ఇంజినీరింగ్ మరియు నాన్ ఇంజినీరింగ్ వివిధ కోర్సులలో అడ్మిషన్ కొరకు క్రింద తెలిపిన ట్రేడ్లలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎలేక్ట్రిషియాన్- రెండు సంవత్సరాల కోర్స్, ఫిట్టర్ - రెండు సంవత్సరాల కోర్స్, డ్రాట్స్మాన్ - రెండు సంవత్సరాల కోర్స్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ - రెండు సంవత్సరాల కోర్స్, మెకానిక్ డిజిల్- సంవత్సరం కోర్స్, కోప సంవత్సరం కోర్స్ ఉన్నాయని తెలిపారు. కావున ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ముందుగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి జూన్ 10 లోగా ఐటిఐ తెలంగాణ అనే వెబ్సైటులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2024 జులై 1 నాటికి 14-సంవత్సరాలు నిండిన 10వ తరగతి /8వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కలదు, అయితే 8వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు కొన్ని కోర్సులకు మాత్రమే అర్హులని వాటి వివరాలను వెబ్సైట్లో పొందపరచినట్లు తెలియజేశారు. అడ్మిషన్ ప్రయోజనాల కోసం విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేకమైన మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడి, ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. నమోదిత మొబైల్ నెంబర్, ఈమెయిల్ చిరునామా కోర్సు వ్యవధిలో ఏవిధంగాను సవరణలకు అనుమతించబడద న్నారు. ట్రైనీ వెరిఫికేషన్ కొరకు ట్రైనీలు రిజిస్టర్ మొబైల్ నెంబర్ను మాత్రమే ఉపయోగించాలి, వేరొక మొబైల్ నెంబర్ ని ఉపయోగించడం వల్ల ఐటిఐ విద్యార్థి ఆడ్మిషన్ తిరస్కరణకు దారితీస్తుం దన్నారు. ఈ కేవైసీ కోసం ఇతరుల ఆధార్ నంబర్లను ఉపయోగించకూడదని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9110523925, 9885249516 నంబర్లలో సంప్రదించాలన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం, మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో వడ్డెపావని అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందడంతో దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి పిలుపు మేరకు మృతురాలి కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వడ్డె పావని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసానిచ్చారు. మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ వెంకట్ నారాయణ, మాజీ ఎంపీపీ మహాదేవ్ గౌడ్, వడ్డె బాలస్వామి, వడ్డె రాజు, నెల్వడి విజయ్, వడ్డె రాజు, గోవిందహల్లి రాములు, రమేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ వడ్డె భాను, వడ్డె కురుమన్న ఉన్నారు.

# అంతర్జాతీయ గుర్తింపు పొందిన వాగ్దేవి జూనియర్ కళాశాల

## - రాష్ట్రంలో ఐఎస్ఓ పొందిన మొదటి కళాశాల వాగ్దేవి - పలువురి ప్రశంసల వెల్లువ




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ డైజేషన్ (ఐఎస్ఓ) సంస్థ ద్వారా ఐఎస్ఓ 21001:2018 అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు ఉన్న జూనియర్ కళాశాలగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ జూనియర్ కళాశాలగా వాగ్దేవి జూనియర్ కళాశాల గుర్తింపు పొందినది. ఈ సందర్భంగా ఐఎస్ఓ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య శనివారం సర్టిఫికెట్ ను కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డికి అందించారు .ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ,గత 8 సంవత్సరాల నుండి విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందిస్తూ క్రమశిక్షణను విద్యా విలువలను మానవీయ విలువలను పెంపొందిస్తూ సామాజిక స్ఫూర్తిని కలుగజేస్తూ సాధారణ విద్యార్థులు సైతం విజయం సాధించి తమ భవిష్యత్తును బంగారమయంగా మార్చుకోవడానికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పూల బాట వేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్న యాజమాన్యం మరియు అధ్యాపక బృందం గల కళాశాల వాగ్దేవి జూనియర్ కళాశాల అని ఐఎస్ఓ గుర్తింపు పొందిన మొట్టమొదటి ప్రైవేట్ జూనియర్ కళాశాల వాగ్దేవి జూనియర్ కళాశాల అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో గుర్తింపు రావడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ గుర్తింపును ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో పనిని కూడా విశ్రాంతిగా భావించి విద్యార్థుల ఉన్నతికై కష్టపడి జిల్లా ఖ్యాతిని ప్రపంచ నలుములలో చాటాలని సూచించారు .కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యావేత్త హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ విద్యార్థులు పట్టుదలతో చదివే విధంగా తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా నవ సమాజ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషించే మహోన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని ఈ గుర్తింపును ఆదర్శంగా తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా ఖ్యాతిని దేశ నలుములలో చాటాలని అధ్యాపకులు వృత్తినే దైవంగా భావిస్తూ విద్యార్థులకు ఉన్నతమైన బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వాగ్దేవి జూనియర్ కళాశాలకు ఈ గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉందని ఎంతో గర్వపడుతున్నామని దీనినే ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో విద్యార్థులు ఉన్నతికై విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై ఆహార్నిశలు శ్రమిస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల కలలను నిజం చేస్తామని ఈ గుర్తింపు కళాశాలలో పనిచేసే అధ్యాపకుల మరియు అధ్యాపకేతర బృందం కృషి వలన రావడం జరిగిందని ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి, సాదిక్, కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటీ నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, నాగేందర్, రాఘవేంద్రరావు, మెగ్య నాయక్, నరేష్, రఘువరన్ రెడ్డి, సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు





**మక్తల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణం మొత్తం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఉదయము అమ్మ వారికి అభిషేకము, అనంతరం ఆలయ పూజారి గురాచారి అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు, ఆ తర్వాత లలిత సహస్ర నామావళి, విష్ణు సహస్రనామావళి, సామూహిక కుంకుమార్చన, లక్ష పుష్పార్చన అనంతరము అమ్మవారి పల్లకి సేవ, రథోత్సవము, ఒడిబియ్యము, డోలారోహణము, అన్న ప్రసాద వితరణ చేశారు, ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అందరి సహాయ, సహకారాలతో ప్రతి సంవత్సరం అమ్మవారి జయంతిని అద్భుతంగా జరుపుకుంటామని, ఈజయంతిసందర్భంగా పట్టణ,చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకుంటారని అన్నారు, కార్యక్రమంలో మనసాని వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బోరిశెట్టి భాస్కర్, కల్వ శ్రీనివాస్, అనుగొండ శ్రీనివాస్, సత్యనారాయణ, ఆళ్లగడ్డ శ్రీనివాస్,వట్టం రతన్, వాసవి రాము, కిరణ్, సుజిత్, విజయ్ నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, పద్మ, కొత్త విజయలక్ష్మి,సుధ, శారద, ప్రసన్న, త్రివేణి, సృజన, సుష్మిత, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణలోని డిగ్రీ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ ప్రకటన జారీ చేయడం జరిగింది. పాలమూరు విశ్వవిద్యాలయం పరిధి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 21 ప్రభుత్వ, 68 ప్రైవేటు డిగ్రీ కళాశాలలో దోస్తు ద్వారా ప్రవేశ ప్రవేశాలు కల్పిస్తున్నారు. డిగ్రీ కళాశాలలో సీట్లు భర్తీ కోసం మే 6వ తేదీ నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుంది. జూలై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొబైల్ నెంబర్ కు వచ్చిన ఓటీపీ ద్వారా చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు ఇంటర్నెట్ మీ సేవ కేంద్రాలు లేదా స్వయంగా కూడా రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చు. ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులకు సమానంగా డిగ్రీ కోర్సులో కంప్యూటర్ కాంబినేష˘న్తో వివిధ కోర్సులో అందుబాటులో ఉన్నాయి. మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాలలో జిల్లా దోస్తు సహాయ కేంద్రం ను ప్రారంభించారు. దోస్తు నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాల సహాయ కేంద్రాలలో పరిష్కారం పొందవచ్చు. కళాశాలలోని సహాయ కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుంద అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ అలంధర్ భాష తెలియజేశారు. మూడు దశల్లో సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు. డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం తొలి దశ రిజిస్ట్రేషన్ రూ.200 ఫీజుతో మే 6 తేదీ నుండి 29వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. మే 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ ఇవ్వాలి. జూన్ 6వ తేదీన దోస్తు మొదటి దశ సీట్లు కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన వారు జూన్ 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు సీట్లు పొందిన కాలేజీలో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలి. రెండవ దశ రిజిస్ట్రేషన్ జూన్ 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తారు .దీనికి రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజును నిర్ణయించారు. జూన్ 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ అవకాశం ఉంటుంది. జూన్ 18వ తేదీన రెండవ దశ సీట్లు కేటాయింపు ఉంటుంది. జూన్ 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు కళాశాలలో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలి. మూడవ దశ రిజిస్ట్రేషన్ కు కూడా రూ.400 ఫీజు నిర్ధారించారు. జూన్ 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. జూన్ 19వ తేదీ నుండి 26వ వరకు వెబ్ ఆప్షన్, జూన్ 29న మూడో విడత సీట్లు కేటాయింపు జరుగుతుంది. జూన్ 29 తేదీ నుంచి జూలై మూడవ తేదీ వరకు కళాశాలలో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలి. జూలై 1వ తేదీ నుంచి అన్ని కళాశాలలో ఓరియంటేషన్ తరగతులు నిర్వహి స్తారు. జులై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమ వుతాయి. దోస్త్ రిజిస్ట్రేషన్ కోసం పదవ తరగతి మెమో, ఇంటర్మీడియట్ హాల్ టికెట్ నెంబర్, కులం, ఆదాయం ధ్రువపత్రాలు(01-04-2024 తర్వాత జారీ చేసినవి), మూడవ తరగతి నుండి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు నంబర్ పాస్ ఫోటో, విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ మొబైల్ నెంబర్ కు అనుసంధానమై ఉండాలి. దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రీపతి నాయుడు, దోస్త్ కోఆర్డినేటర్ శ్రీ హరి బాబు ఫోన్ నెంబర్ 8008259315, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ఫోన్ నెంబర్ 8019826401 లకు సంప్రదిం చాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ భాష తెలియజేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఐటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757